క్లుప్తంగా

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

కోదాడరూరల్ : అర్హులైన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ సాయాగౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 01.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు సెప్టెంబర్ 19లోగా తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో లేక మీ సమీపంలోని బీఎల్‌ఓల వద్ద ఫారం-6 నింపి ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

శ్రీవిఖనస స్వామికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న పూజారులు, భక్తులు

చిలుకూరు : శ్రావణ పౌర్ణమి సందర్భంగా గురువారం చిలుకూరులోని చెన్నకేశవ ఆలయంలో వైఖనస ఆగమ సృష్టికర్త శ్రీమత్ విఖనస మహాముని తిరునక్షత్రం పురస్కరించుకుని శ్రీవిఖనస ఆచార్యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు సిరికొండ అనంతకృష్ణాచార్యులు, కవిత, పృథ్వీ, దీప్తిల దంపతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఖానస సమాజ రూపకర్త దీవి రాంబాబు, ఆచార్యులు సిరికొండ గాయత్రి ప్రసాద్, లక్ష్మీనరసింహాచార్యులు, వాసుదేవాచార్యులు, ఏడుకొండలు, వెంకట్రామాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా కుంచం మధు



కుంచం మధు

మోతె : వడ్డెర సంఘం మోతె మండల అధ్యక్షుడిగా కుంచం మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం రాఘవాపురం ఎక్స్‌రోడ్డు గ్రామంలో నిర్వహించిన వడ్డెర సంఘం కార్యకర్తల సమావేశంలో మధు మాట్లాడారు. వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలమల్లు ఆదేశానుసారం జిల్లా యూత్ అధ్యక్షుడు వరికుప్పల నవీన్ ఆధ్వర్యంలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. వడ్డెర కులస్తుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆలకుంట్ల ఉపేందర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు గోపి పాల్గొన్నారు.

వికలాంగుల క్రమ శిక్షణ కమిటీ చైర్మన్‌గా సుధాకర్



సుధాకర్

మోతె : వికలాంగుల క్రమ శిక్షణ కమిటీ జిల్లా చైర్మన్‌గా మోతె మండలం హుస్సేన్‌బాద్ గ్రామానికి చెందిన జింజిరాల సుధాకర్ నియమితులయ్యారు. భారత వికలాంగుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఆదేశాల మేరకు తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు సుధాకర్ గురువారం విలేకరులతో తెలిపారు. వికలాంగుల సమస్యల పరిష్కారిని కృషిచేస్తానన్నారు.

పోరాటాలతో సమస్యలు పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కోదాడ : పోరాటాలతో కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ అన్నారు. గురువారం కోదాడలో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీల వేతనాలు పెంచాలని, హమాలీ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



రైతులకు రుణాల చెక్కులు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరావు

కోదాడరూరల్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించి, ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పొందాలని ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. ఎర్రవరం పీఏసీఎస్ సొసైటీలోని రైతులకు నాబార్డు నుంచి డైరీ, గొర్రెల యూనిట్లకు మంజూరైన రూ.30లక్షల రుణాల చెక్కులను గురువారం అందజేసి మాట్లాడారు. రైతులకు పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు, విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ హుస్సేన్, గుగులోతు సైదా, సాజీ, బీమా, విజయ ఉన్నారు.

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో రక్షాబంధన్ వేడుకలను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెల్లు తమ సోదరులకు రాఖీలు కట్టి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. పుట్టినిళ్లకు ఆడపడుచుల రాకతో గ్రామాల్లో సందడి నెలకొంది. –సాక్షి నెట్‌వర్క్



కోదాడ : హైదరాబాద్‌లో ఎంపీ ఉత్తమ్‌కు రాఖీ కడుతున్న ఆయన సోదరి హితశ్రీ



గరిడేపల్లి : గడ్డిపల్లిలో ఎమ్మెల్యే సైదిరెడ్డికి రాఖీ కడుతున్న ముస్లిం మహిళలు



కోదాడ : సామూహిక వేడుకల్లో రాఖీ కడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ : శ్రీమన్నారాయణ కాలనీలో మొక్కకు రాఖీ కడుతున్న యువతులు



గరిడేపల్లి : ఎమ్మెల్యే సైదిరెడ్డికి రాఖీ కడుతున్న ఎంపీటీసీ స్వప్న



హుజూర్‌నగర్‌రూరల్ : ఎంపీపీ శ్రీనివాసుకు రాఖీ కడుతున్న తన సోదరీమణులు



మఠంపల్లి : సోదరులకు రాఖీలు కడుతున్న ఎంపీపీ పార్వతి



గరిడేపల్లి : శివాలయంలో..



నేరేడుచర్ల : సోదరుడికి రాఖీ కడుతున్న చెల్లెల్లు



హుజూర్‌నగర్ : సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి

పండుగలు సంప్రదాయానికి ప్రతీక

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : గ్రామ దేవతల పండుగలు తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో జరిగిన బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠాపనోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా ఉండి ఇలాంటి ఉత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ పూజలు..

కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష స్వగ్రామమైన శ్రీరంగాపురంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కోదాడ : అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



బొడ్రాయి వద్ద పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష, గ్రామస్తులు

బీసీల్లో ఆత్మాభిమానం నింపుతున్న కేసీఆర్



హుజూర్‌నగర్ : బీసీ బంధు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



గరిడేపల్లి : గడ్డిపల్లిలో మసీదు ప్రహరీ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

- ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీసీల్లో ఆత్మాభిమానం నింపుతున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని 7 మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలోని 280 మంది లబ్ధిదారులకు మొదటి విడత రూ.లక్ష బీసీ బంధు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని వివిధ కులవృత్తులకు జీవం పోసిన ఏకై క నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కార్మికులను యజమానులుగా మార్చి వారిలో ఆత్మాభిమానం నింపుతున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీలు గూడెపు శ్రీను, ఎల్.జ్యోతి, కె.వెంకటరెడ్డి, జెడ్పీటీసీలు సైదిరెడ్డి, జగన్‌నాయక్, బీసీ కార్పొరేషన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక..

మఠంపల్లి మండలం రఘునాథపాలెంకు చెందిన హఫీజ్‌ఖాన్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్య పరిష్కారమే లక్ష్యం

గరిడేపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో విద్యుత్ లోవోల్టేజీ సమస్య లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉండడంతో 5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రదేశంలో 8 ఎంవీఏ సామర్థ్యం కలిగిన నూతన పీటీఆర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నగేష్, ఏడీఏ సక్రునాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సీతారాంరెడ్డి, ఎంపీటీసీ స్వప్న, ఉపసర్పంచ్ సైదాబీరాజ మహ్మద్, గురువయ్య, జయరాం నాయక్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మసీదు ప్రహరీ ప్రారంభం

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో సీడీపీ, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.3 లక్షల వ్యయంతో నిర్మించిన మసీదు ప్రహరీ నిర్మాణాన్ని గురువారం ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కబరస్తాన్, మసీదులకు సీడీపీ, ఎస్‌డీఎఫ్ నిధులు విడుదల చేసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ మేకల స్రవంతిశోభన్‌బాబు, మాజీ సర్పంచ్ మాశెట్టి శ్రీహరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులు అమానుషం



కోదాడ : విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



హుజూర్‌నగర్ కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడడం, హత్యలు చేయడం అమానుషమని బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదిని ప్రత్యర్థులు హత్య చేయడాన్ని ఖండిస్తూ గురువారం హుజూర్‌నగర్‌లో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాది హత్యను ఖండిస్తూ ఉత్తరప్రదేశ్‌లో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులపై విచక్షణ రహితంగా లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్‌లకు న్యాయవాదులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు సీహెచ్.యాదగిరి, సీహెచ్. కృష్ణయ్య, జక్కుల వీరయ్య, వి.అంజయ్య, రాఘవరావు, వి.యాదగిరి, కె.సురేష్, పి.శ్రీనివాసరావు, ఎం.నాగేశ్వరరావు, వెంకటేష్, శ్రీను, అడవి రాములు, వీరయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కోదాడ : ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. యుపీలో న్యాయవాదులపై దాడులను ఖండిస్తూ గురువారం కోదాడ కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూపీ పోలీసులు మహిళా న్యాయవాదులపై లాఠీచార్జ్ చేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, ట్రెజరర్ పాషా, వేజెల్ల రంగారావు, గట్ల నరసింహారావు, బాలనర్సయ్య, మంద వెంకటేశ్వర్లు, ఉయ్యాల నర్సయ్య, రియాజ్, కోదండపాణి, నాగరాజు, హేమలత, శ్రీధర్ ఉన్నారు.

మిరప మొక్కలు తొలగించిన వ్యక్తులపై ఫిర్యాదు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : తన పొలంలో మిరప మొక్కలు తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని చింతలపాలెంకు చెందిన రైతు గంధం వీరయ్య కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 276లో తనకున్న 13 గుంటల భూమిలో మిరప సాగు చేయగా పంచాయతీ పేరుతో మొక్కలను తొలగించారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మొక్కలు తొలగించిన వారిపై చర్య తీసుకోవాలని సీపీఐజిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణరెడ్డి కోరారు.

భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ బోనాలు



గరిడేపల్లి : ఎర్రకుంటలో బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, గ్రామస్తులు



నేరేడుచర్ల : బక్కయ్యగూడెంలో బోనాలతో మహిళలు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి, ఎర్రకుంట గ్రామాల్లో గురువారం ముత్యాలమ్మ పండుగ (బోనాలు)ను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ప్రదర్శనగా ముత్యాలమ్మ ఆలయాలకు వెళ్లి నైవేద్యం సమర్పించారు. ఈ బోనాల మహోత్సవాలకు ఎమ్మెల్యే సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హజరై ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

బక్కయ్యగూడెంలో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని బక్కయ్యగూడెం (ఐదవ వార్డు)లో గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అలక సరిత, నాయకులు కంపసాటి అంజయ్య, కొప్పుల లక్ష్మీనారాయణ, రామ్‌రెడ్డి, మలిగిరెడ్డి సైదిరెడ్డి, దుర్గారావు, బూజునూరు సైదిరెడ్డి, మల్లారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, శ్రీను, నవీన్ ఉన్నారు.

వట్టె జానయ్య యాదవ్‌పై కుట్రలు మానుకోవాలి



మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

సూర్యాపేట రూరల్ : నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్‌పై మంత్రి జగదీష్‌రెడ్డి కుట్రలు మానుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకుడు మూడుముంతల నాగరాజు అన్నారు. గురువారం వట్టే జానయ్య యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి నిరంకుశంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. జానయ్య యాదవ్‌పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. జానయ్య యాదవ్, ఆయన కుటుంబ సభ్యులపై వేధింపులే కాకుండా మద్దతు ఇచ్చిన వాళ్లను కూడా వేధించడం, కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో బహుజనులంతా ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి అవినీతిపై విచారణ చేపట్టాలి



మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌తో పాటు మంత్రి జగదీష్‌రెడ్డి అవినీతిపైనా విచారణ చేపట్టాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కబ్జాదారుడికి పెద్ద హోదా కల్పించి ఒక్కసారిగా దొంగగా చిత్రీకరించే ప్రయత్నం చేయడంలో ఆంతర్యం అర్థం కావడం లేదని అన్నారు. ఇన్నాళ్లూ జానయ్య యాదవ్ అవినీతి మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, శనగాని రాంబాబు, నేరేళ్ల మధు, ప్రవీణ్, రాచకొండ దేవయ్య పాల్గొన్నారు.

బదిలీలకు రీషెడ్యూల్ ప్రకటించాలి

తిరుమలగిరి : ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు రీషెడ్యూల్ ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సీహెచ్.సోమయ్య కోరారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లపై కోర్టు స్టేను తొలగించినందున వెంటనే రీషెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. బదిలీలు, ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలని, ఎన్నికల షెడ్యూల్ కన్నా ముందే బదిలీలు జరపాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి



సంతోషిమాత ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

భానుపురి : సంతోషిమాత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం శ్రీసంతోషి మాత జన్మదినం, రాఖీపౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా దేవాలయ ప్రధాన అర్చకుడు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామున 108 కలశాలతో స్వామి వారికి అభిషేకం జరిపారు. దేవాలయ కమిటీ సభ్యుడు బ్రహ్మాండ్లపల్లి దేవిదత్తు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు ముత్యాల హారాన్ని, బంగారు రాఖీని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోడ్రాల అశోక్ దంపతుల చేతుల మీదుగా అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య, మహా సంస్థానం కార్యనిర్వహణాధికారి ఎంఎల్ఆర్ గుప్తా, దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాశ్‌రావు, గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి



ఉద్యోగ విరమణ పొందిన కార్మికులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. గురువారం శానిటేషన్ సిబ్బంది భిక్షమ్మ, అక్కమ్మ, అంతమ్మల ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, సురేష్, గౌసుద్దిన్, ప్రభు పాల్గొన్నారు.

మొత్తం ఓటర్లు 2,30,406



- కోదాడ నియోజకవర్గ ఓటర్ల వివరాలు వెల్లడించిన అధికారులు
- పురుషుల కన్నా స్త్రీలు అధికం
- 11 మంది ట్రాన్స్‌జెండర్లు
- 286 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

కోదాడ : త్వరలో జరగనున్న అంసెబ్లీ ఎన్నికల కోసం అధికారులు ఓటర్ల జాబితా తయారు చేశారు. ఆగస్టు 16వ తేదీ వరకు ఓటర్లుగా నమోదు చేసుకున్న వారి వివరాలను అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే చెప్పాలని వివిధ రాజకీయ పార్టీలను అధికారులు కోరారు. ఇంకా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకొనే అవకాశం కూడా ఉండడంతో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి ఓటర్ల సంఖ్యలో మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉంది.

స్త్రీ ఓటర్లే అధికం..

కోదాడ నియోజకవర్గంలో మొత్తం 2,30,406 మంది ఓటర్లు ఉండగా వారిలో స్త్రీ ఓటర్లు 1,17,062 మంది కాగా పురుష ఓటర్లు 1,13,333 మంది ఉన్నారు. పురుషుల కన్నా స్త్రీ ఓటర్లు 3,729 మంది ఎక్కువగా ఉన్నారు. వీరితో పాటు 11 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. కోదాడ పట్టణంలోనే పురుష ఓటర్ల కన్నా స్త్రీ ఓటర్లు 2970 మంది ఎక్కువగా ఉన్నారు. కోదాడ, మోతె మండలాల్లో స్త్రీ ఓటర్ల కన్నా పురుష ఓటర్లు స్వల్పంగా ఎక్కువగా ఉన్నారు. నడిగూడెం మండలంలో తేడా కేవలం ఇద్దరే కావడం విశేషం.

286 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు..

నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి 286 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మోతె మండలంలో 46, మునగాలలో 44, చిలుకూరులో 38, అనంతగిరిలో 33, కోదాడ పట్టణం, మండలం కలిపి 96, నడిగూడెం మండలంలో 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

కోదాడ నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు

	పురుష ఓటర్లు	స్త్రీ ఓటర్లు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
కోదాడటౌన్	25,553	28,523	09	54,067
కోదాడ రూరల్	14,982	14,482	-	29,464
నడిగూడెం	11,377	11,379	01	22,755
మునగాల	16,996	17,418	-	34,412
చిలుకూరు	15,122	15,749	-	30,871
అనంతగిరి	11,963	12,323	01	24,286
మోతె	17,340	17,188	-	34,528
మొత్తం	1,13,333	1,17,062	11	2,30,406